బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరిగాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బచ్చన్నపేటకు వచ్చినప్పుడు ఉన్న పరిస్థితికి నేటి పరిస్థితి ఎంతో మార్పుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు గోదావరి జలాలతో నిండుకుండల్లా ఉన్న చెరువులు, నేడు ఎండిపోయి ఎక్కిరిస్తున్నాయని అన్నారు. 24 గంటల కరెంటు, రైతుభరోసా, రూ.2 లక్షల పంట రుణాల మాఫీ సరిగ్గా అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ మాయమాటలతో ప్రజలు మోసపోయారని తెలిపారు. తెలంగాణ రాకముందు ఎలా ఉండేనో పరిస్థితి మళ్లీ ఇప్పుడు అలాగే కనిపిస్తున్నదన్నారు. సాగునీటికోసం నాడు బీఆర్ఎస్ కార్యకర్తలే కొట్లాడారని గుర్తు చేశారు. కాల్వలు, వాగుల వద్దకు వెళ్లింది బీఆర్ఎస్ కార్యకర్తలే అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటున్నది గులాబీ కార్యకర్తలే అన్నారు. నీలిమా దవాఖానాలో ఉచిత వైద్య సేవలకు నియోజకవర్గ ప్రజలను తీసుకెళ్లడంలో కార్యకర్తలు ముందున్నారని పల్లా వివరించారు. నేటికీ కేసీఆర్‌నే అన్నివర్గాల ప్రజలు గుర్తు చేస్తున్నారని అన్నారు. రిజర్వాయర్లు, డ్యాంల నిర్మాణం కేసీఆర్ కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ నెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు మండలం నుంచి ఐదు వేల మంది తరలిరావాలన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరుపై నిర్వహించిన సర్వేలో తనకు ఆరో స్థానం దక్కడం నియోజకవర్గ ప్రజలదే అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, మండల నాయకులు గంగం సతీష్‌రెడ్డి, బావండ్ల కృష్ణంరాజు, వేముల విద్యాసాగర్, కల్లూరి అనిల్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి,బాల్‌రెడ్డి, స్వామి, రాజు గౌడ్, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, అయిలయ్య, ఫిరోజ్, సిద్దారెడ్డి, కిష్టయ్య, నర్సింహులు, హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, స్వామి, మధుప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

వల్మిడి ఆలయం వద్ద గాయపడి పాలకుర్తిలోని దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నారి మనుశ్రీని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

### బాధితులను పాలకుర్తి ఎమ్మెల్యే

## పరామర్శించకపోవడం బాధాకరం

పాలకుర్తి, ఏప్రిల్ 7: అధికారుల వైఫల్యంతో మండలంలోని వల్మిడి సీతారామ చంద్రస్వామి ఆలయంలో టెంట్లు కూలి గాయపడిన బాధితులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పరామర్శించకపోవడం బాధాకరమని జడ్పీలో బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న సోమవారం చెన్నూరుకు చెందిన మనుశ్రీని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ కార్య నిర్వహణాధికారి రాములోరి కల్యాణంలో భక్తులకు కనీస వసతులు కల్పించలేదని మండిపడ్డారు. శ్రీరామ నవమి వేడుకల్లో ముగ్గురికి తీవ్ర గాయాలైనా అక్కడే ఉన్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి బాధితులను పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందించడంతోపాటు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ నేతృత్వంలో ఆందోళన చేస్తామన్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, నాయకులు దొంతమల్ల గణేశ్, బానోత్ మహేందర్, లకావత్ సురేశ్, నాగరాజు, వెంకట్, జోగు గోపీ ఉన్నారు.



తమ్మడపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

లక్ష్మీనారాయణపురంలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 : రైతుల నుంచి కొనుగోలు చేసిన ధానాన్ని వెంటనే మిల్లులకు తరలించి వారి డబ్బులను బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. మండలంలోని తమ్మడపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. పల్లా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలన్నారు. సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని ఆయన అధికారులను కోరారు. దళారులు కొనుగోలు కేంద్రాలకు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతావెంకటాచారి, కొడవటూరు ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్మన్ మద్దికుంట రాధ, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, సిద్దారెడ్డి, దూడల కనకయ్యగౌడ్, ఆఖిల్, బాలరాజు, ప్రతాప్‌రెడ్డి, హరీశ్, సిద్ధులు, జిల్లా సందీప్, తిర్మల్ రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తమ్మడపల్లి, పోచన్నపేట, నాగిరెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీసీలు నర్సింహులు, తిరుమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

పాలకుర్తి/దేవరుప్పుల : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం ముత్తారం, లక్ష్మీనారాయణపురం, దేరుప్పుల మండలం కొత్తవాడలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఆనంతరం పాలకుర్తి మండలం తీగారంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి సర్కారు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. దళారులకు అమ్మొద్దని సూచించారు. ధాన్యంలో తేమ పేర రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ఎన్ వసంత, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఏపీఏంలు పిట్టల నరేందర్, వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో ఆవుల రాములు, తహసీల్దార్లు పీ శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయ ణ, గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరాం, ఉప్పల సురేశ్ బాబు, పోగు శ్రీనివాస్, మజ్జిగ శ్రీశైలం, బండిపెల్లి మణేమ్మ, బైకాని శ్రీశైలం, బేతి కుమార్, భూమ రంగయ్య, బొమ్మగాని భాస్కర్ పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ నిర్మించాలని ఆందోళన

### సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదు ట మహాధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 7 : జనగామ పట్టణంలోని బాణాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న నేషనల్ హైవే బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదు ట మహాధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌కు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు మాట్లాడుతూ బాణాపురం నూతన హైవే (163) పై ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి అండర్ పాస్ ఏర్పాటు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో 72 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా, ప్రభు త్వం స్పందించడం లేదన్నారు. దీంతో కలెక్టరేట్ వద్ద మహాధర్నా చేపట్టినట్లు తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ డీఈ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేలా మాట్లాడడం మానుకోవాలన్నారు. దీనిపై ఆలోచిస్తామని చెప్పడం సమంజసం కాదని తెలిపారు. అండర్ పాస్ ఏర్పాటు వల్ల ఆ మార్గంలో ఇతర గ్రామాలకు ప్రతిరోజు వెళ్లే 10 వేల మంది ప్రజలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదిలోపు దీక్షా శిబిరం వద్దకు అధికారులు వచ్చి స్పష్టమైన ప్రకటన చేయకుంటే జాతీయ రహదారిని దిగ్బందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, జిల్లా నాయకులు బూడిద గోపి, శేఖర్, విజేందర్, నరేందర్, చందు, సోమన్న, అజారుద్దీన్, దస్తగిరి, గణేశ్, లింగం, వెంకటమల్లయ్య, లలిత, బీరయ్య, శ్రావణ్, ప్రశాంత్, చందు, మహేందర్, వెంకటేశ్, రజిత, జయ, గౌసియా, నాజియా, రజిత, మల్లేశ్, అంజయ్య, యాకయ్య, శివ, అంజమ్మ, పద్మ, వసంత, నీలిమ, మమత, సుగుణ, హరీశ్, సంపత్, ఎల్లయ్య, సైదులు, విజేందర్, మధు, సిద్ధమ్మ పాల్గొన్నారు.

### పెట్రోల్, డీజిల్ ధరల పెంపును

## ఉపసంహరించుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 7 : కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం సరైంది కాదని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ సంపదను సంపన్న వర్గాలకు దోచిపెడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ బ్యారెల్ ధర తగ్గినపుడు పైసా దించకుండా, ఇవాళ సంపన్నులకు ఉపయోగపడేలా ధరలు పెంచడం ప్రధాని నరేంద్ర మోదీకే చెల్లుతుందని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థికంగా భారాలు మోపుతున్నారని విమర్శించారు. దీనికి నిరసనగా మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## బాధితుడికి జీపీ ఉద్యోగుల సాయం

రఘునాథపల్లి, ఏప్రిల్ 7: మండలంలోని మేకలగట్టులో కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్న వేల్పుల నాగరాజు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో బాధితుడు హనుమకొండలోని ఓ ప్రవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయితీ సిబ్బంది, జీపీ ఉద్యోగుల సంఘం మండల కమిటీ సభ్యులు సోమవారం దవాఖానకు వెళ్లి బాధితుడు నాగరాజును పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని బాధిత కుటుంబానికి తమవంతు గా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేశ్, నాయకులు బుస్సారి సత్యనారాయణ, రాపోలు రాజ్‌కుమార్, అజ్మత్, నల్లా రాజయ్య, బద్దుల భిక్షపతి, తాటికాయల మల్లేశ్, జేరిపోతుల షారోన్ పాల్గొన్నారు.

## ఎల్ ఐసీ జనగామ బ్రాంచికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

### ఎల్ ఐసీ ఎస్‌డీఎం సుబ్రహ్మణ్యం

సక్సెస్ మీట్ సంబురాల్లో ఎస్‌డీఎం, సిబ్బంది

జనగామ, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) : అత్యధిక పాలసీలు, ప్రీమియం సేకరణలో ఎల్ ఐసీ జనగామ బ్రాంచీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలువగా, జాతీయస్థాయిలో 15 ర్యాంక్ సాధించింది. దీనికి సంబంధించిన వివరాలను ఎల్ఐసీ ఎస్‌డీఎం సుబ్రహ్మణ్యం వెల్లడించారు. సోమవారం జనగామలోని ఎల్ ఐసీ కార్యాలయం ఎదుట అధికారులు, సిబ్బంది, ఏజెంట్లతో సక్సెస్ మీట్ నిర్వహించి సంబురాలు చేశారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ జనగామ బ్రాంచి లక్ష్యం రూ.85 కోట్లకు గానూ ఫైనాన్సియల్ ఇయర్ ముగియక ముందే రూ.88 కోట్లు రాబట్టిందని అన్నారు. 9300 పాలసీల సేకరణ లక్ష్యంగా ఉంటే 9316, రూ.5 కోట్ల సింగిల్ ప్రీమియం లక్ష్యంగా ఉంటే రూ.5.76 కోట్లు, నాన్ సింగిల్ ప్రీమియం రూ.17.80 కోట్లకుగాను రూ.17.82 కోట్లు, మొదటి సంవత్సరం పాలసీల రెన్యూవల్ ప్రీమియం రూ.4.80 కోట్లకు గాను రూ.4.97 కోట్లు సేకరించింది. మొదటి సంవత్సరం ప్రీమియం ఆదాయం రూ.27.60 కోట్లకు గాను రూ.28.57 కోట్లు, గ్యారెంటెడ్ 4 యులిప్ ప్రీమియం రూ.6.40 కోట్లకుగాను రూ.7.37 కోట్లు, వెయిటెడ్ రెన్యూవల్ ప్రీమియం రూ.23.10 కోట్లకు గాను రూ.23.37 కోట్లను జనగామ బ్రాంచి సాధించిందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని లక్ష్యాలను సాధిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ బస్వరాయ్, సేల్స్ మేనేజర్ రవిశంకర్, సీనియర్ బ్రాంచీ మేనేజర్ హరిలాల్, బ్రాంచీ మేనేజర్ (స్టేషన్‌ఘన్‌పూర్) మోతీలాల్, ఏబీపీ దునీలాల్, డీవోలు, సిబ్బంది, ఏజెంట్లు గట్టు అమర్‌నాథ్, బి.శ్రీనివాస్, కరుణామయి పాల్గొన్నారు.

## రూ. 30 వేలిస్తే చెక్కు ఇస్తా..

### 'కల్యాణలక్ష్మి' డబ్బుల కోసం పాలకుర్తి తహసీల్దార్ డిమాండ్

### ఇచ్చిన చెక్కును తిరిగి తీసుకున్నవైనం

విలేకరులతో మాట్లాడుతున్న ఉడుత పరశురాములు-కేతమ్మ

పాలకుర్తి, ఏప్రిల్ 7: 'కల్యాణలక్ష్మి చెక్కా.. రూ.30 వేలు లంచం ఇస్తేనే ఇస్తా.. లేకుంటే ఇవ్వను.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. నేను ఎవరికీ భయపడేది లేదు.. కింది నుంచి మీది వరకు ఉంటాయి ఖర్చులు.. ' అంటూ ఇచ్చిన చెక్కును తిరిగి తీసుకున్న తహసీల్దార్ ఉదంతం చర్చనీయాంశమైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన ఉడుత పరశురాములు-కేతమ్మ దంపతుల కుమార్తె ఐశ్వర్యకు ఇటీవలె వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో కల్యాణలక్ష్మి పథకానికి వధువు తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకున్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్‌తో పాటు పదోతరగతి మెమోతో వయస్సు సర్టిఫికెట్ కల్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన పత్రాలు సమర్పించారు. అప్పటి ఆర్ఐ శరత్ చంద్ర, ప్రస్తుత తహసీల్దార్ పీ శ్రీనివాస్ మామూళ్లు తీసుకుని సంతకాలు చేసి ఫైల్ పంపారు.. కల్యాణ లక్ష్మీ పథకం మంజూరై రూ.లక్షా 116 తో చెక్ వచ్చింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి లబ్ధిదారులకు ఇటీవల కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఉడుత పరశురాములు-కేతమ్మ దంపతుల కుమార్తె ఐశ్వర్యకు సంబంధించిన చెక్కును మాత్రం తహసీల్దా దగ్గరే ఉంది. కాగా పరశురాములు-కేతమ్మకు శనివారం తహసీల్దార్ శ్రీనివాస్ చెక్కు ఇచ్చి ఫొటో దిగాడు. కొద్ది సమయానికే తహసీల్దార్ చెక్కు ఇవ్వాలి అని అడిగి తీసుకున్నాడు. ఎందుకు సారూ అంటే పని ఉంది చెక్కు తర్వాత ఇస్తా అని తీసుకున్నాడని బాధితుడు ఉడుత పరశురాములు-కేతమ్మ సోమవారం విలేకరులకు తెలిపారు. చెక్కు ఇవ్వాలని కోరగా ఇవ్వనని రూ.30 వేలు ఇస్తేనే ఇస్తానని చెప్పాడని బోరున విలపించారు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని అని తహసీల్దార్‌ను ప్రశ్నించగా 'మీ ఊరిలో కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్‌కు మీరూ రూ.30 వేలు ఇవ్వాలంట.. అందుకే చెక్కు ఆపుతున్నా..' అని చెప్పాడు. మేము అప్పు ఉంటే చెక్కుకు ఏం సంబంధం మీకేం సంబంధం సారూ అని అడగగా నాకు కాంగ్రెస్ లీడర్లు ఫోన్‌లు చేస్తున్నారని చెప్పారని వారు వాపోయారు. తొలుత తనకే రూ.30 వేలు లంచం అడిగాడు. మళ్లీ గట్టిగా గొడవకు దిగితే శ్రీకాంత్ పేరు చెబుతున్నాడని వారు ఆరోపించారు. 17 ఏళ్లకే మీ కుమార్తెకు పెళ్లి చేశారని అందుకే విచారణ చేయాలని మరోసారి చెబుతున్నాడన్నారు. మైనర్ బాలిక కాదని మేము కల్యాణ లక్ష్మీ పథకానికి అన్ని సర్టిఫికెట్లు సమర్పించామని, ఇప్పుడు అపుడు ఏందని వారు ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించి చర్యలు తీసుకుని మా చెక్కు ఇప్పించాలని పరశురాములు-కేతమ్మ వేడుకున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ పి శ్రీనివాస్‌ను వివరణ కోరగా మైనర్ బాలికకు పెళ్లి చేశారని ఫిర్యాదు ఉందన్నారు. విచారణ జరిపి చెక్కు ఇస్తామని చెప్పానన్నారు. తాను ఎవరినీ డబ్బులు అడగలేదన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### 'ప్రజావాణి'లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 7 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 'ప్రజావాణి'లో భాగంగా 43 మంది అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బచ్చన్నపేట మండలం కొన్నె శివారు రామచంద్రగూడెంలో సాగు చేస్తున్న నీలగిరి చెట్లతో వాటి పరిసరాల్లోని వ్యవసాయ భూముల్లో వేసిన బోర్లలో నీరు అడుగంటుతున్నదని పలువురు తెలిపారు. వీటిని తొలగించాలని అదనపు కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. దేవరుప్పులకు చెందిన గోలి సోమిరెడ్డి తనకు వారసత్వంగా వచ్చిన భూమి సర్వే నంబర్లను సరి చేయాలని అర్జీ అందజేశారు. లింగాలఘనపురం మండలం నేలపోగులకు చెందిన పసునూరి సమ్మయ్య తనకు వారసత్వంగా చెందాల్సిన సర్వే నంబర్ 435/4లోని 20 గుంటల భూమితో పాటు ఇల్లును అతడి సోదరి స్వరూపకు తల్లి పట్టా చేసిందని, ఈ క్రమంలో తనకు న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. రఘునాథపల్లి మండలం కుర్చపల్లికి చెందిన వారాల వెంకట నారాయణకు చెందిన భూమి పట్టా పాస్ పుస్తకంలో అసైన్డ్ ల్యాండ్‌గా నమోదైందని, దాన్ని సరిచేయాలని అర్జీ అందజేశారు. జనగామకు చెందిన అబ్దుల్ హఫీజ్ కాస్మి ఆధ్వర్యంలో పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టంను ముస్లింలు అంగీకరంచడం లేదని పేర్కొంటూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు అర్జీ సమర్పించారు. జనగామ పట్టణంలోని 13వ వార్డు మినీ స్టేడియం ఎదురుగా ఉన్న ఓపెన్ జిమ్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మూడు ఇళ్లను తొలగించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్, నర్ర నవీన్, రాజ్ కుమార్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు అర్జీ అందజేశారు. అనంతరం రోహిత్ సింగ్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతనాయక్, సీపీవో పాపారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో మన్సూరి పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఆహ్వాన పత్రిక ఇస్తున్న జాతర కమిటీ సభ్యులు

## జాతరకు రావాలని ఎర్రబెల్లికి ఆహ్వానం

దేవరుప్పుల, ఏప్రిల్ 7: మండల కేంద్రంలో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు జరిగే భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి వారి కల్యాణోత్సవాలు అతిథిగా రావాలని కోరుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును జాతర కమిటీ బాధ్యులు కోరారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను జాతర కమిటీతో పాటు బీఆర్ఎస్ మండల నాయకులు వరంగల్ జిల్లా పర్వతగిరిలోని ఎర్రబెల్లి నివాసంలో సోమవారం కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. దీనికి మాజీ మంత్రి ఎర్రబెల్లి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానన్నారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.5 లక్షలు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అర్చకుడు పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, మునగాల ఉమాప్రకాశ్, కాసారపు సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు ఈదునూరి నర్సింహారెడ్డి,కారుపోతుల భిక్షపతి, ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, తోటకూరి కిష్టయ్య, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, బాషిపాక అబ్బయ్య, బొందుగుల సోమయ్య, శీల తిరుమలేశ్, గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న పాల్గొన్నారు.

## జీపీ సిబ్బంది సమస్యలపై ఎమ్మెల్యే పల్లాకు వినతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు తప్ప మిగిలిన సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందించడం లేదని ఆరోపిస్తూ సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. సిబ్బంది మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్లతో సమానంగా తాము విధులు నిర్వర్తిస్తున్నా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదన్నారు. తమకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్‌తో మాట్లాడుతున్న క్రైస్తవులు

## గుడ్ ఫ్రైడే వేడుకలకు అనుమతి ఇవ్వాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 7 : స్టేషన్ ఘన్‌పూర్ శివారులోని కల్వరి కొండ (తలకాయల గుట్ట)పై గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని స్థానిక క్రైస్తవులు తహసీల్దార్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాదర్ కొలంబో మరణాంతరం ఆయన స్మారక క్రీస్తు కల్వరి కొండపై గుడ్‌ఫ్రైడేతో పాటు ఈస్టర్ వేడుకలను జరుపుకునే వారిమని వారు తెలిపారు. కాగా స్టేషన్ ఘన్‌పూర్‌కు సంబంధం లేని వారు గుట్టపై శివలింగం ఏర్పాటు చేసి మతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రవర్తించారని ఆరోపించారు. దీంతో ఆ ప్రాంతంలో ఎవరు, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దంటూ 145 సెక్షన్ అమలు చేస్తున్నారని వివరించారు. దీంతో 15 ఏళ్లుగా కల్వరి కొండపై గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించడం లేదన్నారు. ఇటీవల హిందువులు అక్కడి వెళ్తున్నందున అక్కడ గుడ్ ఫ్రైడే వేడుకలకు అనుమతి ఇవ్వాలని క్రైస్తవులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్, జ్యోతి కుమార్, తాటికొండ అనిల్, తాటికొండ సన్ని, జీడి రమేశ